క్లుప్తంగా

నేటి నుంచి విద్యుత్ సరఫరాలో అంతరాయం

రామన్నపేట : మండలకేంద్రంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల కారణంగా ఈనెల 18 నుంచి 21వ తేదీ వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఎఈ జె.నర్సింహ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రామన్నపేట మండలకేంద్రంతో పాటు నీర్నెముల ఫీడర్‌కు మధ్యాహ్నం 12గంటల నుంచి సాయంత్ర 4గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

అనారోగ్యంతో పంచాయతీ కార్మికుడు మృతి

బీబీనగర్ : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో పని చేసే ట్రాక్టర్ డ్రైవర్ మదుగుల మల్లేష్(50) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు ఆయన మృత దేహాని సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మిక నాయకులు గణపతి, యాదమ్మ, భిక్షపతి, ఈశ్వరయ్య, యాదగిరి, బాలయ్య, సుధాకర్, నర్సమ్మ, అండాలు తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య రామమందిర అక్షింతల ఊరేగింపు

తుర్కపల్లి : అయోధ్య రామమందిర అక్షింతలను మండల కేంద్రంలో ఆదివారం తెలంగాణ విగ్రహం నుండి డప్పు చప్పుళ్లతో గ్రామంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయం వరకు ఊరేగించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ క్రీడాకారులకు పండ్లు పంపిణీ

వలిగొండ : మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కబడ్డీ క్రీడాకారులకు ఆదివారం మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బచ్చు శ్రీనివాస్, బొడిగె మధు, పోలేపాక భిక్షపతి, వంగరి రమేష్, లింగస్వామి, మైసోళ్ల శ్రీకాంత్, పల్లెర్ల నరేష్, పోలేపాక సాయి కుమార్, పబ్బు దినేష్ తదితరులు పాల్గొన్నారు.

108 లో ప్రసవం.. తల్లీ బిడ్డ క్షేమం!

యాదగిరిగుట్ట రూరల్ : 108 అంబులెన్స్‌లో మహిళ ప్రసవించి, మగ బిడ్డకు జన్మనిచ్చిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది.. వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని మాసాయిపేట గ్రామంలో బీహార్‌కు చెందిన సోని, తన భర్తతో కలిసి, గ్రామంలో ఉన్న ఓ డెయిరీ ఫామ్‌లో కొన్ని రోజులుగా పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో 9నెలల గర్భిణీతో ఉన్న సోనికి పురిటి నొప్పులు రావడంతో 108 అంబులెన్స్‌ను సంప్రదించారు.. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలిస్తుండగా.. మార్గమధ్యంలోనే ప్రసవించి, మగ బిడ్డకు జన్మనిచ్చింది. సోనితో సహా పుట్టిన మగ బిడ్డ కూడా క్షేమంగా ఉందని, వారిని యాదగిరిగుట్టలోని పీహెచ్‌సీకి తరలించామని, 108 సిబ్బంది తెలియజేశారు.

ఆర్థిక సాయం అందజేత



స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న మిత్రులు

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని జనగాం గ్రామంలో నాతి వెంకటేశం మృతి చెందడంతో ఆయన మిత్రులు ఆదివారం రూ.30వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆ కుటుంబంకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో గజవెల్లి వెంకటేశ్వర్లు, ఎదుటి తిరుమలేష్, మునీర్, జి. శ్రీనివాస్‌లు, కొండోజు వెంకటేశ్వర్లు, ఒర్సు వెంకటేష్, శేఖర్, రాములు, రాంబాబు, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

షర్మిల జన్మదిన వేడుకలు



ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

భువనగిరి : వైఎస్సార్‌టీపీ అధినేత షర్మిల జన్మదిన వేడుకలు ఆదివారం ఆ పార్టీ రాష్ట్ర యూత్ కో ఆర్డినేటర్ కొకుంట్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రాష్ట్రంలో 3,800కిలో మీటర్ల ప్రజా ప్రస్థానం పాదయాత్రను నిర్వహించి రాష్ట్రంలోని నియంత్ర పాలనను అంతమొందించేందుకు కాంగ్రెస్ పార్టీకి పూర్తి స్థాయిలో మద్దతు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్‌గౌడ్, కరకాల రమేష్, రాములు, సాయి, విష్ణువర్దన్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నత్తనడకన రోడ్డు విస్తరణ పనులు

- చౌటుప్పల్ – సంగెం డబుల్ రోడ్డుకు రూ.18కోట్లు కేంద్ర నిధులు మంజూరు
- నిర్మాణ పనులకు ఏడాది క్రితం శంకుస్థాపన
- పలు చోట్ల రోడ్డును తవ్వి వదిలేసిన కాంట్రాక్టర్
- ప్రమాదాలబారిన పడుతున్న వాహనదారులు



చౌటుప్పల్-సంగెం మార్గంలో విస్తరణ జరగాల్సిన రోడ్డు



చిన్నకొండూరు గ్రామ శివారులో తవ్వి వదిలేసిన రోడు

చౌటుప్పల్ : చౌటుప్పల్ నుండి వలిగొండ మండలం సంగెం గ్రామం వరకు రెండు వరుసల రోడ్డు విస్తరణ పనులకు ఏడాది కిందట శంకుస్థాపన చేశారు. ఈ విస్తరణకు సెంట్రల్ రోడ్డు ఫండ్ కింద కేంద్ర ప్రభుత్వం రూ.18 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఈ నిధులతో 13.2 కిలోమీటర్ల దూరం వరకు రెండు వరుసలుగా చేపట్టేందుకు గతేడాది డిసెంబర్ 24న అప్పటి విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఆ మరుసటి రోజు నుండే పనులు ప్రారంభమవుతాయి అన్నంతగా జరిగిన హడావుడి ప్రస్తుతం పత్తాలేకుండా పోయింది. ఆరు నెలల కిందట ప్రారంభమైన పనులు నత్తనడక కొనసాగుతున్నాయి.

గ్రామాల్లో రోడ్డుకు ఇరువైపులా నిర్మాణాలు

ఈ రహదారిలో చౌటుప్పల్, చిన్నకొండూరు, పెద్ద కొండూరు, తమ్మలోనిబావి, సంగెం గ్రామాలు ఉన్నాయి. 13.2కిలోమీటర్ల దూరం వరకు ప్రస్తుతం ఉన్న సింగిల్‌రోడ్డు రెండు వరుసలుగా మారనుంది. తమ్మలోనిబావి మినహా మిగతా మూడు గ్రామాల్లో రోడ్డుకు ఇరువైపులా నిర్మాణాలు ఉన్నాయి. అందులో ముఖ్యంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో జాతీయ రహదారి నుండి జెడ్పీ ఉన్నత పాఠశాల దాటేంత వరకు రెండు వైపులా ఇళ్లు దుకాణ సముదాయాలు భారీగానే ఉన్నాయి. ఆ ప్రకారంగా రెండు వరుసల విస్తరణకు రోడ్డు మధ్య నుండి ఇరువైపులా 33ఫీట్లుగా నిర్ణయించారు. అందులో భాగంగా కొలతల ప్రక్రియను సైతం ఇప్పటికే పూర్తి చేశారు. నిర్మాణాలను ఎంత వరకు కూల్చివేయాలో తెలిసేలా గుర్తులు సైతం వేశారు. కానీ ఇప్పటి వరకు నిర్మాణాలకు వేసిన కొలతల హద్దులు, కూల్చివేతలపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

ఆందోళనలో నిర్వాసితులు

పట్టణ కేంద్రంలోని చిన్నకొండూరు చౌరస్తా నుండి స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల వరకు సుమారుగా 1.5కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఇక్కడే ఇళ్లు, దుకాణ సముదాయాలు అత్యధికంగా ఉన్నాయి. అప్పుడెప్పుడో దశాబ్దాల కిందట జరిగిన నిర్మాణాలు కావడంతో ప్రస్తుతం రోడ్డుకు దగ్గరగా ఉన్నాయి. ఇప్పుడు వెడల్పు కారణంగా తొలగించాల్సి రావడంతో చాలా నిర్మాణాలకు తీవ్రమైన నష్టం చేకూరే అవకాశం ఉంది. దీంతో సంబంధిత యజమానులు ఆందోళనకు గురవుతున్నారు. ప్రత్యామ్నాయం చూపాలని అధికారులు, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

మొదటి నుంచి ఆలస్యంగానే పనులు

రోడ్డు విస్తరణ పనులు శంకుస్థాపన చేసిన వెంటనే ప్రారంభం అవాల్సి ఉంది. కానీ ఈ ఏడాది మే నెలలో ప్రారంభమయ్యాయి. అప్పటి నుండి పనులు సాగుతూనే ఉన్నాయి. ఇప్పటికీ ఇంకా గ్రామాల్లో కల్వర్టుల పనులు జరుగుతున్నాయి. చిన్నకొండూరు, పెద్దకొండూరు గ్రామాలతోపాటు చౌటుప్పల్‌లోని చిన్నకొండూర్ రోడ్డులో సీసీ రోడ్డు పనులు పూర్తయ్యాయి. గ్రామాల్లో రెండు వరుసల కోసం కొద్ది రోజుల క్రితం రోడ్డును తవ్వి కంకర పోసి వదిలేశారు. ఎందుకు ఆలస్యం అవుతుందో తెలియడంలేదు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ లోపమే పనుల ఆలస్యానికి కారణంగా పలువురు భావిస్తున్నారు.

పనులు వేగంగా జరగడంలేదు



చౌటుప్పల్ నుండి సంగెం మార్గంలో ప్రస్తుత రద్దీకి అనుగుణంగా డబుల్ రోడ్డు ఎంతో అవసరం. శంకుస్థాన జరిగి ఇప్పటికే ఏడాది కావస్తున్నా పనుల్లో వేగం లేదు. ఎక్కడికక్కడ రోడ్డును తవ్వి వదిలేశారు. వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. రాత్రి వేళల్లో ప్రయాణం నరకంగా మారుతోంది. కాంట్రాక్టర్ పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడు. పనుల ఆలస్యంపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి.

– వాకిటి మహేందర్‌రెడ్డి, గ్రామస్తుడు, తమ్మలోనిబావి

పనుల్లో నాణ్యతా లోపమే



నిర్మాణ పనుల్లో నాణ్యతా లోపమే కనిపిస్తుంది. నాసిరకంగా పనులు జరుగుతున్నాయి. రోడ్డు వెడల్పు కోసం తీస్తున్న గుంతల్లో ఇసుక, కంకర, సిమెంటుకు బదులుగా అధికబాగం మట్టితో నింపుతున్నారు. అధికారుల పర్యవేక్షణ అంతంత మాత్రంగా ఉంటుంది. ఎన్నిమార్లు చెప్పినా పట్టించుకోవడంలేదు. ణ్యతా లోపంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తా.

– కాయితి రమేష్‌గౌడ్, పెద్దకొండూర్ గ్రామ సర్పంచ్

నాణ్యత విషయంలో రాజీ ఉండదు

చౌటుప్పల్-సంగెం రోడ్డు వెడల్పు పనులు కొనసాగుతున్నాయి. ఎప్పటికప్పుడు తాము పర్యవేక్షణ చేస్తూనే ఉన్నాము. కల్వర్టుల నిర్మాణం పూర్తయ్యింది. బ్రిడ్జీల నిర్మాణం కొనసాగుతుంది. గ్రామాల్లో సీసీరోడ్డు నిర్మాణ పనులు సైతం ఇప్పటికే పూర్తయ్యాయి. పనులు నాణ్యతతోనే జరుతున్నాయి. నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదు. అన్ని రకాల పరిశీలనలు చేశాకే బిల్లుల చెల్లింపు ఉంటుంది.

– లింగయ్య, ఏఈ, ఆర్అండ్‌బీ, చౌటుప్పల్

రెండు వందల రోజులు గడువు ఇస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ : రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు చేసేందుకు వంద కాదు రెండు వందల రోజులు గడువు ఇస్తామని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఆరు గ్యారంటీలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత తొలిసారిగా చౌటుప్పల్, నారాయణపురం మండలాల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం మండల పరిధిలోని దామెర గ్రామంలో ఓ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల వారీగా సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపు, ఓటములు సహజమన్నారు. గెలవగానే విర్రవీగడం, ఓడిపోతే కుంగిపోవడం తమకు తెలియదని తెలిపారు. తెలంగాణ ఉద్యమం నుండి నేటి వరకు ఇలాంటి ఆటుపోట్లు ఎన్నో చూశానన్నారు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం శ్రమించానని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి, జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపాలిటీ, మండల అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, గిర్కటి నిరంజన్, కత్తుల లక్ష్మయ్య, సర్పంచ్‌లు ఎలువర్తి యాదగిరి, దోనూరి జైపాల్‌రెడ్డి, నాయకులు బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, ఢిల్లీ మాధవరెడ్డి, కొత్త పర్వతాలు, ముప్పిడి శ్రీనివాస్, బొడిగె బాలకృష్ణ, గోశిక నర్సింహ్మా, గూడూరు చంద్రశేఖర్‌రెడ్డి, పీసరి బల్వంత్‌రెడ్డి, వెంకటేశ్, వెంకటయ్య తదిరులు పాల్గొన్నారు.

అక్రమంగా మట్టి తరలింపు



పాటిమట్లలో ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

మోత్కూరు : గ్రామంలోని పురాతన ఏనె మట్టిని అక్రమంగా తరలిస్తుండగా గ్రామస్తులు అడ్డుకున్నారు. వాహనాల డ్రైవర్లు అడ్డు తగిలిన గ్రామస్తులపై అసభ్య పదజాలంతో దూషించి టిప్పర్లతో తొక్కించి చంపుతామని బెదిరించడంతో ఆదివారం గ్రామస్తులు ఆందోళనకు దిగారు. గ్రామస్తుల కథనం ప్రకారం గ్రామంలోని పురాతన ఏనే మట్టిని అక్రమంగా తరలిస్తున్న వాహనాలకు గ్రామ యువకులు కొందరు అడ్డంగా తిరిగి వాహన డ్రైవర్లను అడ్డుకున్నారు. దీంతో వారిని బెదిరించడంతో అనంతరం పాటిమట్ల క్రాస్ రోడ్డు వద్ద గ్రామస్తులు రాస్తారోకో చేపట్టారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని మట్టిని తరలిస్తున్న వాహనాలను అడ్డుకున్నారు. గ్రామస్తులను సముదాయించారు. సోమవారం సాయంత్రం వరకు మట్టిని తరలించొద్దని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. దీంతో తాత్కాలికంగా సమస్య సద్దుమణిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ జినుకల మల్లయ్య, బొనుగ నరేందర్‌రెడ్డి, మురళీ తదితరులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్ఐ ఏమిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి గ్రామస్తులకు, కాంట్రాక్టర్‌కు సర్ది చెప్పారు. గ్రామ పంచాయతీ, రెవెన్యూ శాఖ పరంగా అనుమతులు ఉన్నాయని తేలిన తరువాతనే మట్టిని తరలించాలని గ్రామస్తులు డిమాండ్ చేయగా సోమవారం కలెక్టరేట్‌కు వెళ్లి నిర్ధారణ జరిగిన తరువాతనే మట్టిని తరలిస్తామని హామీ ఇవ్వడంతో సమస్య సద్దుమణిగింది.

ఎమ్మెల్యే కుంభంకు సన్మానం

వలిగొండ. : మండలంలోని ముద్దాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాశం సత్తిరెడ్డి, సూది నర్సిరెడ్డి , కందాటి నిఖిల్ రెడ్డి, వాకిటి మచ్చేందర్ రెడ్డి, సోలిపురం నర్సిరెడ్డి, శ్యామల బక్కారెడ్డి , సూది శ్రీనివాస్‌రెడ్డి , రాజశేఖరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ప్రభుత్వ విప్ పరామర్శ



మోటకొండూరు : ఆర్థిక సాయం అందజేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



రాజాపేట : విప్ ఐలయ్యకు శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

మోటకొండూర్ : ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడిన మండల కేంద్రానికి చెందిన ఎత్తరి దుర్గయ్య, గండికోట నరసింహలను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి భరోసాను కల్పించి ఆర్థిక సాయం అందజేశారు. ఆయనతో పాటు బాల్ద రామకృష్ణ, బాల్ద వెంకటేష్, బాల్ద సిద్దులు, రేగు శ్రీనివాస్, మల్కయ్య, కొల్లూరి మల్లేష్, భూమండ్ల మహేష్, గవ్వల సిద్దులు, ఆలేటి ఉమేష్, కొండ మహేష్, వడ్డెబోయిన ఉపేందర్ తదితరులు ఉన్నారు.

ఐలయ్యను కలిసిన కాంగ్రెస్ నాయకులు

గుండాల : మండలంలోని గంగాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను ఆదివారం కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు దూదిగామ నాగరాజు, నాయకులు చంద్రగిరి రమేష్, గణేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ ఐలయ్యకు శుభాకాంక్షలు

రాజాపేట : ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రభుత్వ విప్‌గా నియామకమైనందు ఆదివారం రాజాపేట మండల కాంగ్రెస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కలిసి శాలువాతో సత్కరించారు. లఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్, నాయకులు నెమిల కేదారి, చంద్రశేఖర్, నవీన్, మోటె బాలనర్సయ్య, బింగి రమేష్, కటుకం గణేష్, చిన్నపోచయ్య, యాదగిరి, మహేష్, హరీష్, శివ, ప్రశాంత్, నారాయణ, పరమేష్, నరేందర్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప మహాపడి పూజ



భువనగిరి : పూజల్లో పాల్గొన్న అయ్యప్పమాలధారులు



రామన్నపేట : విగ్రహాన్ని ఊరేగిస్తున్న అయ్యప్ప మాలధారులు



రామన్నపేట : పడిని వెలిగిస్తున్న అయ్యప్పమాలధారులు

భువనగిరి : పట్టణంలోని గంజ్ మార్కెట్‌లో శనివారం రాత్రి అయ్యప్ప స్వామి మహాపడిపూజ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోహన్దాస్ గురుస్వామి, విశ్వరూపగురుస్వామి, స్వాములు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలకేంద్రంలోని శ్రీ హరిహర పుత్ర అయ్యప్పస్వామి దేవాలయ ప్రాంగణంలో శనివారం రాత్రి 36వ మండల మహాపడిపూజను వైభవంగా నిర్వహించాలి. నగరసంకీర్తన అనంతరం అయ్యప్పస్వామి ప్రతిమకు పంచామృతాలతో అభిషేకాలు చేశారు. పద్దెనిమిది బంగారుమెట్ల పై పడిని వెలిగించారు. అయ్యప్ప మాలధారులకు డీసీఎంఎస్ డైరెక్టర్ జెల్ల వెంకటేశం అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బైరబోయిన లక్ష్మణ్, కాలేరు వీరేశం, జాల శేఖర్ రెడ్డి, కడారి మల్లేశ్వర్‌రావు, ముస్కు బాబు, ఐతరాజు శ్రీనివాస్, కందుల నర్సింహ, గంగాపురం ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.

పడిపూజలో ప్రభుత్వ విప్

తుర్కపల్లి : తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో ఆదివారం ఎర్రోజు భిక్షపతి గురుస్వామి 18వ మహాపడి పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఐలయ్య హాజరై పూజలు చేశారు. అనంతరం విప్ ఐలయ్యను అయ్యప్పమాలధారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శంకర్‌నాయక్, నాయకులు వెంకటేశ్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి, మోహన్‌బాబునాయక్, శ్రీనివాస్‌యాదవ్, ఎంపీపీ చీర శ్రీశైలం , బాలరాజుగౌడ్, భాస్కర్‌నాయక్, అనిల్, లింగారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, బాల్‌రెడ్డి, ఐలయ్య, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం కార్యాలయం ప్రారంభం



కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడుతున్న కూరపాటి రాములు

మోత్కూరు : పట్టణంలోని పద్మశాలి కాలనీలో పద్మశాలి సంఘం కార్యాలయాన్ని ఆ సంఘం అధ్యక్షులు కూరపాటి రాములు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పద్మశాలీల ఐక్యత కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు. చేనేత కార్మికులకు ఆసరా పింఛన్, కుటుంబంలో ఒక్కరికే పింఛన్ ఇస్తున్నందున భార్యా భర్తలకు కూడా వర్తింపజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు ఎలగందుల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు పసునూరి యాదయ్య, ప్రధాన కార్యదర్శి వంగరి రాములు, సహాయ కార్యదర్శి రమేష్, కోశాధికారి నోముల రమేష్, సహాయ కార్యదర్శి గుర్రం చంద్రశేఖర్, పసునూరి రమేష్, డైరెక్టర్లు ముషం సంతోష, ఏల వెంకటేష్, జోగు రామచంద్రయ్య, పోచం రాజు, చిందం శ్రీను పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాలు అందజేత

మోత్కూరు : మండలంలోని పాలడుగు గ్రంథాలయానికి అమిత్ర ఘాత యువజన సంఘం సభ్యులు రూ.6 వేల విలువ చేసే పోటీ పరీక్షల పుస్తకాలను ఆదివారం గ్రంథాలయానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మరిపల్లి యాదయ్య, ఉప సర్పంచ్ ఎడ్ల భగవంత్, సంఘం అధ్యక్షులు పబ్బుకంట్లం, కార్యదర్శి యమకాంత్, సురేష్, మహేష్, పవన్‌కుమార్, కృష్ణ పాల్గొన్నారు.

దూసరి వీరయ్యగౌడ్‌కు నివాళి



నివాళులర్పిస్తున్న టెస్కాబ్ వైస్ చైర్మన్ మహేందర్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి

బొమ్మలరామారం : తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమకారుడు, రిటైర్డ్ హెడ్మాస్టర్ దూసరి వీరయ్య గౌడ్ దశదినకర్మ ఆదివారం జలాల్‌పూర్‌లో ఆయన నివాసం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డిలు వీరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. హెచ్‌ఎంగా, ఉద్యమకారుడిగా వీరయ్య చేసిన సేవలను పలువురు వక్తలుకొనియాడారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్ నర్సింహ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోలగౌని వెంకటేష్ గౌడ్, ఎంపీటీసీ మడిగే నర్సింహులు, సర్పంచ్ వెంకటేష్, అంజనేయులు, శ్రీధర్, శ్రీనివాస్, మల్లారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్టీ సెల్ చైర్మన్‌ను కలిసిన నాయకులు



చైర్మన్‌ను సన్మానిస్తున్న గిరిజన సంఘం నాయకులు

రాజాపేట : కాంగ్రెస్ ఎస్టీ సెల్ రాష్ట్ర చైర్మన్ బెల్లయ్య నాయక్‌ను డీసీసీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాంజీనాయక్, ఉపాధ్యాక్షులు రాములునాయక్, మండల అధ్యక్షుడు రాజేంద్రనాయక్‌లు కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయనకు యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి ప్రసాదాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి గిరిజనుల ఐక్యతకు కృషి చేసినందుకు ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మన్య నాయక్, క్రాంతి నాయక్, ఎన్ఎస్‌యూఐ కార్యదర్శి రవీంద్రనాయక్, బిక్ష నాయక్, శ్రీకాంత్ నాయక్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీల్లో రాణించాలి

భువనగిరి : ఫిబ్రవరిలో గుజరాత్ రాష్ట్రంలో నిర్వహించనున్న జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో రాణించాలని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. అదివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ క్రీడాకారుల ఎంపిక పోటీలను ప్రారంభించి ఆయన మాట్లాడారు. క్రీడలు క్రీడాకారుల్లో మానసిక, శారీరక ధృడత్వంలో పాటు సోదరభావం పెరుగుతుందన్నారు. జాతీయ స్థాయి పోటీల్లో జిల్లా క్రీడాకారులు ప్రతిభ కనబర్చి జిల్లాకు పేరు తీసుకరావాలన్నారు. అనతరం క్రీడా పోటీల్లో ఎంపికైన వారికి బహుమతులను అందజేశారు. తెలంగాణఅథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర పరిశీలకులు శంభులింగం, జిల్లా ప్రధాన కార్యదర్శికోనేటి గోపాల్, కోశాదికారి గోనూరి శ్రీనివాస్, నక్కల సత్యనారాయణ, మాటూరి వినోద్, కబీరుద్దీన్, కృష్ణ, శోభ, యాదగిరి, సునీల్, మహేష్, రాకేష్, పవన్ పాల్గొన్నారు.

వడ్డెర సహకార సంఘం నూతన కమిటీ ఎన్నిక



నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న నాయకులు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని దంతూర్ గ్రామంలో వడ్డెర సహకార సంఘం నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బోదాసు పెద్ద ఈదయ్య, గౌరవ అధ్యక్షుడిగా బోదాసు శంకరయ్య, ఉపాధ్యక్షుడిగా బోదాసు బాలరాజు, ప్రధానకార్యదర్శిగా బోదాసు రమేశ్‌బాలయ్య, కార్యదర్శిగా బోదాసు లక్ష్మీనారాయణ, కోశాధికారిగా విజయ్‌కుమార్, సహాయకార్యదర్శులుగా నర్సింహ, బోదాసు రాజు, చిన్న ముత్యాలు, కార్యవర్గ సభ్యులుగా పల్లపు హరికృష్ణ, వరికుప్పల నర్సింహ, బోదాసు గణేశ్, శ్రీనివాస్, సంపంగి సత్యనారాయణ, రవి, సాగర్‌లను ఎన్నుకున్నారు. అలాగే వడ్డెర యువజన సంఘం అధ్యక్షుడిగా పల్లపు సురేశ్, ఉపాధ్యక్షుడిగా సాయి, సునిల్, ప్రధానకార్యదర్శిగా బోదాసు శివకుమార్, నర్సింహ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు బోదాసు సత్యనారాయణ, ఉపసర్పంచ్ శ్రీనివాస్, చిన్న ఈదయ్య, చంద్రయ్య, సహదేవులు, పరమేశ్, వెంకటేశ్, యాదయ్య, అంజయ్య, రాంచంద్రం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం



సిరిపురంలో నగర సంకీర్తన చేస్తున్న భక్తులు

రామన్నపేట : మండలకేంద్రంలోని శ్రీచెన్నకేశవ స్వామి దేవాలయం, సిరిపురం శ్రీ సీతారామాంజనేయస్వామి దేవాలయంలో ఆదివారం ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. తెల్లవారుఝామున మూల విరాట్టులకు పంచామృత అభిషేకాలు నిర్వహించారు. భక్తులు భజన గీతాలు ఆలాపిస్తూ నగర సంకీర్తన నిర్వహించారు. ఉత్సవ మూర్తులను పల్లకిలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్లు లవనం ఉపేందర్, రాపోలు స్వామి, జెల్లా వెంకటేశం, రాపోలు రమేష్, గంజి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గురుకులంలో ఉచిత వైద్యశిబిరం

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని సర్వేల్ గురుకుల పాఠశాలలో పూర్వ విద్యార్థులు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. అదే విధంగా నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో కేరిర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి డాక్టర్ యాదగిరి, సంఘం అధ్యక్షుడు డాక్టర్ నరేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, ఉపాధ్యాక్షులు మల్లేశం, సభ్యులు శంకరాచారి, రఘనందన్, సంపత్‌కుమార్ పాల్గొన్నారు.



విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు